Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక



రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



సంపుటి : 26 | సంచిక : 135 | హైదరాబాద్ | మంగళవారం 07 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


### ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాతే..

# కేబినెట్ విస్తరణ!

## ఈసారి బీసీ.. లంబాడీ సామాజికి వర్గానికి చోటు

పనితీరు ఆధారంగా కొందరికి ఉద్యాసన

ఖాళీ పోస్టుతో పాటు మరో ముగ్గురికి అవకాశం?

కసరత్తు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

బీసీల నుంచి ఆదికి అవకాశం?

రెండున్నరేళ్లలో పలుమార్లు మంత్రివర్గ విస్తరణ చేపట్టి కొత్త మంత్రులకు అవకాశం ఇచ్చారు. అయితే, పూర్తిస్థాయిలో మంత్రులను సైతం నియమించుకోలేని స్థితిలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. వాస్తవానికి సీఎం రేవంత్ ఈ దిశగా అడుగులు వేసినా.. పార్టీలోని సీనియర్లు కొందరు ఆయన అడుగులకు అడ్డం పడ్డారన్నది వాస్తవం.



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సగ భాగం పూర్తయ్యింది. అయినా, ఒక మంత్రి పదవి ఖాళీగానే ఉంది. ఎప్పుడు మంత్రివర్గ విస్తరణ అనుకున్నా.. రాజకీయ సామాజిక సమీకరణలు ముందడుగు పడనివ్వడం లేదు. ఖాళీగా ఉన్న స్థానంతో పాటు ఇప్పటి వరకు ఉన్న మంత్రుల్లో వారి పనితీరును బట్టి మరో ఇద్దరు, లేదా ముగ్గురికి


- మిగతా 2వ పేజీలో




### ఐదేళ్ల పదవీకాలంలోపు

## అర్హులందరికీ తులం బంగారం

తెలంగాణలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

కేరళ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 6: అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, దాంట్లో భాగంగా తులం బంగారం పథకాన్ని కూడా తీసుకొస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కొంత ఆలస్యం జరిగినా అర్హులైన ప్రతీ ఒక్కరికీ తులం బంగారం


- మిగతా 2వ పేజీలో




## ఎజెండాలో ఆ రెండే పెండింగ్!

యూసీసీ, 'ఒక దేశం, ఒకే ఎన్నిక'పై మోదీ

వాటిని త్వరలోనే నెరవేరుస్తామని వెల్లడి

బీజేపీ ఎదుగుదలకు కార్యకర్తలే మూలం

పార్టీ వ్యవస్థాపక దిన ప్రసంగంలో ప్రధాని

న్యూఢిల్లీ: "బీజేపీ ఎజెండాలోని కీలకాంశాల్లో అసంపూర్తిగా మిగిలినవి రెండే. ఒకటి 'ఒక దేశం, ఒకే ఎన్నిక'. మరొకటి ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)" అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "వాటిపై ఇప్పటికే దేశవ్యాప్తంగా సానుకూల చర్చలు జరుగుతున్నాయి. త్వరలో ఆ రెండు హామీలను కూడా నెరవేరుస్తాం" అని వెల్లడించారు. బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. భారత్‌ను


- మిగతా 2వ పేజీలో




ఇప్పటివరకు దాదాపు రూ.5,400 కోట్లు ఆ ఇళ్లు కట్టుకునే పేదల ఖాతాల్లో వేశాం. సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన ఎప్పుడైనా చేసిందా?. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఏమేం కావాలో అంచనాలు సిద్ధం చేస్తున్నాం. తెలంగాణ ఆడపడుచులకు వచ్చే డిసెంబర్‌లో ఇందిరమ్మ చీరలు అందజేస్తాం.. చిలుకపచ్చ రంగు చీరలు అందిస్తాం. పేదల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే మా ప్రయత్నం.

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### 2034 వరకు

# మా సర్కారే

## మళ్లీ గడీల పాలన కావాలని ఎవరూ కోరుకోరు

- పిప్రి సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- పదేళ్లలో మీరు చేయలేని ఎన్నో గొప్ప పనులు చేశాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని ప్రాంతాలు కూడా అభివృద్ధి
- పార్టీలు చూడకుండా, ప్రజల కష్టాలు చూసి పథకాలు
- గత ప్రభుత్వం సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన ఎప్పుడైనా చేసిందా? అంటూ నిలదీత
- పాదయాత్ర సందర్భంగా ప్రజలతో ఏర్పరుచుకున్న అనుబంధానికి నిదర్శనం ఈ సభ: డిప్యూటీ సీఎం భట్టి
- రూ. 614 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన రేవంత్, భట్టి
- ఎస్‌హెచ్‌జీలకు వడ్డీలేని రుణాలు.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

ఆదిలాబాద్, ఏప్రిల్ 06 (ప్రజాతీర్పు):

'మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. 2034 వరకు ప్రజా ప్రభుత్వమే కొనసాగుతుంది.. మీ బాగోతం ప్రజలు చూశారు.. మళ్లీ గడీల పాలన కావాలని ఎవరూ కోరుకోరు. పదేళ్లలో మీరు చేయ లేని ఎన్నో గొప్ప పనులు మా ప్రభుత్వం చేసింది.. ఇంకా చేయాల్సినవి ఉన్నాయి..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'అడ్డు పడడానికి ఊరూరా తిరగడం కాదు.. ఎంతసేపూ లొల్లి పెట్టాలి.. యాగీ చేయాలనే దృక్పథంతోనే వెళ్తున్నారు..' అంటూ విపక్ష బీఆర్‌ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

**పదేళ్లలో ఇలాంటి సంప్రదాయం చూశారా?**

'పీసీసీ అధ్యక్షుడిగా అప్పట్లో నిర్మల్‌లో నిరసన తెలిపినా, ఇంద్రవెల్లిలో దండోరా పెట్టినా.. భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించినా.. ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉక్కు సంకల్పంతోనే పోరాటం కొనసాగించాం. ఎన్ని కేసులు పెట్టినా కొట్లాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి


- మిగతా 2వ పేజీలో




## సింగిల్‌గానే..

జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మూడు మేయర్ స్థానాలూ గెలుస్తాం

రాష్ట్రంలో బీజేపీకి మంచి రోజులు

తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి

పార్టీలో ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దు : రాంచందర్‌రావు



## ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలి

ఎన్నికలకు ముందు పహల్గామ్ తరహా దాడికి బ్లూప్రింట్ సిద్ధమైందా?

బెంగాల్ సీఎం మమత సంచలన ఆరోపణలు

కోల్‌కతా, ఏప్రిల్ 6: పశ్చిమ బెంగాల్ ఎన్నికల మొదటి దశ పోలింగ్‌కు మరో రెండు వారాలే గడువు ఉంది. అటు అధికార టీఎంసీ, బీజేపీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్రమోదీ రాజీనామా చేయాలని, ఎన్నికలకు ముందు పహల్గామ్ తరహా దాడికి బీజేపీ బ్లూప్రింట్ సిద్ధమైందా? అని సంచలన ఆరోపణలు చేశారు. కోల్‌కతాపై దాడిచేస్తామన్న పాక్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలపై ప్రధాని ఎందుకు స్పందించలేదని ప్ర శ్నించారు. మమత చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పందమ వుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఘాటుగానే స్పందించింది. తృణమూల్ కాంగ్రెస్


- మిగతా 2వ పేజీలో





2లో


### రూ.3 వేల కోట్ల విలువైన భూములను

# కొల్లగొట్టే కుట్ర

కోహెడలో మార్కెట్‌కి 200 ఎకరాల స్థలం, డీపీఆర్ సహా 350కోట్లు సిద్ధంగా ఉన్నా పనులెందుకు ప్రారంభించలేదు?

వివాదంలో ఉన్న 'దిల్'భూములను మార్కెట్‌కు ఎలా ఇస్తారు ?

రైతులు ముఖ్యమా? వ్యాపారులు ముఖ్యమా తేల్చుకోవాలి

ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్‌రావు



### బాసరలో 225 కోట్ల దేవాలయ

# అభివృద్ధి పనులకు శ్రీకారం

శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయానికి సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ప్రారంభం

బాసర పర్యటనలో సీఎం ప్రత్యేక పూజలు, అక్షరాభ్యాసం

ముధోల్‌లో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన

జిల్లా వారసత్వాన్ని ప్రతిబింబించే కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ


2లో

# ఎజెండాలో ఆ రెండే పెండింగ్!

(మొదటి పేజీ తరువాయి)

స్వయంసమృద్ధంగా, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే బీజేపీ లక్ష్యమని పునరుద్ఘాటించారు. "బ్రిటిష్ హయాం నాటి వందలాది నల్ల చట్టాలను వదిలించుకున్నాం. పార్లమెంటు నూతన భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించుకున్నాం. ట్రిపుల్ తలాక్‌ను నిషేధించుకున్నాం. పౌరసత్వ సవరణ చట్టం తెచ్చాం. అయోధ్యలో రామ మందిరం నిర్మించుకున్నాం. ఇవన్నీ బీజేపీ చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాల తాలూకు ఫలితాలే" అని పేర్కొన్నారు. వికసిత భారత నిర్మాణానికి తమ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందన్నారు.

### కార్యకర్తలే బలం

ఆరెస్సెస్ అనే వటవృక్షం నుంచి పుట్టుకొచ్చిన బీజేపీ జాతీయ సమగ్రత వంటి ఉన్నత లక్ష్యాల సాధనే పరమావధిగా రాజకీయ రంగప్రవేశం చేసిందని మోదీ అన్నారు. రెండు లోక్‌సభ స్థానాలతో మొదలైన బీజేపీ ఎదుగుదల అప్రతిహతంగా సాగిందంటూ గుర్తు చేసుకున్నారు. "కాంగ్రెస్‌కు అధికారమే పరమావధి. బీజేపీ ప్రస్థానం మాత్రం సేవే పరమార్థంగా కొనసాగుతోంది. నిత్యం సమాజ హితానికి పాటుపడే పార్టీ బీజేపీ. దేశమే ముందన్నది పార్టీ మనసా వాచా నమ్మే సూత్రం. నిస్వార్థ సేవకు బీజేపీ కార్యకర్తలు పెట్టింది పేరు. బీజేపీ భావజాలం దేశమంతటికీ విస్తరించడంలో వారిదే కీలక పాత్ర. కార్యకర్తల దశాబ్దాల కృషి ఫలితంగానే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది" అంటూ ప్రస్తుతించారు. "దేశంలో కాంగ్రెస్ పాలనలో బీజేపీ కార్యకర్తలు చెప్పలేనన్ని నిర్బంధాలను ఎదుర్కొన్నారు. హింసే రాజకీయ సంస్కృతిగా మారిన పశ్చిమబెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో ప్రాణత్యాగాలు కూడా చేయాల్సి వచ్చింది" అన్నారు. బీజేపీ కార్యకర్తలకు పార్టీ వ్యవస్థాపక దిన శుభాకాంక్షలు తెలుపు తూ ఎక్స్‌లో కూడా ప్రధాని పోస్టు పెట్టారు.

### ఎన్డీఏకు పాతికేళ్లు

సంకీర్ణ రాజకీయాలకు అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన ఘనత బీజేపీదేనని మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ఆవిర్భావానికి కూడా పాతికేళ్లు నిండాయని గుర్తు చేసుకున్నారు. "దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక కూటమి ఎన్డీఏ మాత్రమే. అందరినీ కలుపుకుపోయే తత్వం దాని సొంతం. ప్రాంతీయ ఆకాంక్షలకు పెద్దపీట వేయడం ఎన్డీఏ లక్షణం. దేశవ్యాప్తంగా కూటమి నానాటికీ విస్తరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనం" అని మోదీ ప్రశంసించారు. "ప్రజలు వారసత్వ రాజకీయాలనూ చూశారు. వామపక్ష రాజకీయాలనూ గమనించారు. వాటితో పోలిస్తే బీజేపీ మోడల్ పాలన అది?వతీయమైనది. విధాన స్థిరత్వం దాని ప్రధాన లక్షణం. భౌగోళిక మార్పులు, చొరబాట్లు, అవినీతికి అడ్డుకట్ట, బానిస మనస్తత్వం నుంచి ప్రజలకు ముక్తి వంటివి బీజేపీతోనే సాధ్యం. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమన్నారు. మేం దాన్ని సుసాధ్యం చేసి చూపించాం. జాతీయ భద్రత, ఉగ్రవాదం వంటి కీలకాంశాలపై బీజేపీది ఎప్పుడూ స్థిరమైన వైఖరే" అని స్పష్టం చేశారు. బీజేపీ మహిళా పక్షపాతి అని మోదీ స్పష్టం చేశారు. 1994లో తొలిసారిగా మహిళా రిజర్వేషన్ల అంశాన్ని లేవనెత్తింది తమ పార్టీయేనని గుర్తు చేశారు. 2029 సాధారణ ఎన్నికల నుంచి లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు స్పష్టం చేశారు. పార్టీలో కూడా మహిళలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోదీ

# రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

హిందూ వ్యతిరేకి అని, మైనారిటీల ఓట్ల కోసం ఇంతగా దిగజారిపోయిందని మండిపడింది. నాడియా జిల్లా బెతుదహరిలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో బెంగాల్ సీఎం మమతాబెనర్జీ మాట్లాడుతూ.. కోల్‌కతాపై దాడిచేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఆదివారం కూచ్ బెహార్ ర్యాలీలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. పాక్ మంత్రి బెదిరింపులపై ఎందుకు స్పందించలేదని దీదీ ప్రశ్నించారు. ఇందుకు కారణం ఏంటి? ఏదైనా బ్లూప్రింట్ ఉందా? ఎన్నికలకు ముందు మరో పహల్గామ్ ఉగ్రదాడి జరగబోతోం దా?" అని అనుమానం వ్యక్తం చేశారు. అం తేకాదు, బెంగాల్ ప్రజలను ఢిల్లీ లక్ష్యంగా చేసుకుంటే.. తగిన విధంగా బదులిస్తామన్నారు. 'కోల్కతాపై దాడిచేస్తామంటే భారతీయులుగా మేము సహించం.. మౌనంగా ఉన్న మీకు(మోదీ) ఏమీ అనిపించడం లేదా? వెంటనే ప్రధాని రాజీనామా చేయాలి' అని డిమాండ్ చేశారు.

## బాసరలో 225 కోట్ల దేవాలయ

# అభివృద్ధి పనులకు

### శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయానికి సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ప్రారంభం

### బాసర పర్యటనలో సీఎం ప్రత్యేక పూజలు, అక్షరాభ్యాసం

### ముధోల్‌లో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన

### వారసత్వాన్ని ప్రతిబింబించే కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ

నిర్మల్ ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు )

నిర్మల్ జిల్లాలోని బాసరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.225 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకోగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ ఁ ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇన్చార్జి మంత్రి), దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ జానకి షర్మిల తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. దేవాలయ సమీపంలో రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి, అదనంగా రూ.200 కోట్లతో ముధోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌కు ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, భైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాతే.. కేబినెట్ విస్తరణ!

(మొదటి పేజీ తరువాయి)

స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే పదవుల్లో ఉన్న వారి పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి సహా అధిష్ఠానం ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతుంది. అయితే, ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత ఈ ప్రక్రియ చేపట్టాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం..

### తొలగిన అడ్డంకులు

రెండున్నరేళ్లలో పలుమార్లు మంత్రివర్గ విస్తరణ చేపట్టి కొత్త మంత్రులకు అవకాశం ఇచ్చారు. అయితే, పూర్తిస్థాయిలో మంత్రులను సైతం నియమించుకోలేని స్థితిలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. వాస్తవానికి సీఎం రేవంత్ ఈ దిశగా అడుగులు వేసినా.. పార్టీలోని సీనియర్లు కొందరు ఆయన అడుగులకు అడ్డం పడ్డారన్నది వాస్తవం. కానీ, గత గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల తర్వాత అధిష్ఠానం వద్ద సీఎం రేవంత్‌రెడ్డికి పరపతి పెరిగింది. ఆయన మాటపై అధిష్ఠానానికి గురి కుదిరింనట్లు చెబుతున్నారు. ఈక్రమంలో ఆయన తన మంత్రివర్గాన్ని విస్తరించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు.

### ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణయం

కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలపైనే దృష్టి కేంద్రీకరించింది. ముఖ్యంగా కేరళ, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకంగా భావిస్తున్నారు. ఈ సమయంలో కేబినెట్ విస్తరణ చేపడితే పార్టీ లోపల అసమ్మతి స్వరాలు వచ్చే అవకాశం ఉందని, అందుకే ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. కేవలం ఖాళీగా ఉన్న ఒక మంత్రి పదవిని భర్తీ చేయడం మాత్రమే కాకుండా, ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరును సమీక్షించి పెద్ద ఎత్తున మార్పులు చేపట్టేలా సీఎం ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. గత ఏడాది కాలంగా మంత్రుల పనితీరు, శాఖల పురోగతి, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఒక సమగ్ర నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. పనితీరు తక్కువగా ఉన్న ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులను తప్పించి కొత్త నాయకులకు అవకాశం ఇవ్వాలని సీఎం భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈసారి కేబినెట్ విస్తరణలో సామాజిక సమీకరణాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇప్పటివరకు సరైన ప్రాతినిధ్యం లేని బీసీ నాయకులు, అలాగే లంబాడి సామాజిక వర్గం నుంచి ఒక ప్రతినిధికి మంత్రి పదవి ఇవ్వాలని సీఎం ఆలోచిస్తున్నట్లు సమాచారం. బీసీ నాయకులకు అవకాశం ఇవ్వాల్సి వస్తే వేములవాడ నుంచి విజయం సాధించిన ఆది శ్రీనివాస్‌కు కలిసి వస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డితో ఆది శ్రీనివాస్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రభుత్వ విప్‌గా ఆయన పనితీరుపై సీఎం సంతృప్తిగా ఉన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే రాష్ట్రంలో పార్టీ బలపడే అవకాశం ఉందనే భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇన్నాళ్లు బీఆర్ఎస్ ఆధిపత్యం ఉన్న వేములవాడలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజరాజేశ్వరీ ఆలయ అభివృద్ధి పనులతో పాటు, పక్కనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం కూడా ఉండటంతో పార్టీని బలోపేతం చేసేందుకు ఆదికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రానున్న మంత్రివర్గ విస్తరణలో ఆది శ్రీనివాస్‌కు అవకాశం ఇవ్వాలని బీసీ సంఘాలు, వేములవాడ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నాయి.

## రూ.3 వేల కోట్ల విలువైన భూములను

# కొల్లగొట్టే కుట్ర

### ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్‌రావు

రంగారెడ్డి జిల్లా: 'అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి.. సెటిల్‌మెంట్లకు దిగుతోంది. ఇప్పటికే నాదర్‌గుల్‌లోని రూ.7 వేల కోట్ల విలువైన భూములను కొల్లగొట్టేందుకు యత్నించిన ప్రభుత్వ పెద్దలు.. తాజాగా కోహెడలోని మరో రూ.3 వేల కోట్ల విలువ చేసే 200 ఎకరాల పండ్ల మార్కెట్ భూములను కూడా తమ అనుయాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు'అని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఎమ్మెల్యేలు పి.సబితారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, బండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్‌తో కలిసి సోమవారం ఆయన కోహెడలో పర్యటించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే..

### భూములను కొల్లగొట్టేందుకే

'కొత్తపేటలోని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్ల మార్కెట్‌ను కట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. ఆ మేరకు 2020లో జీఓ నంబర్ 11 తీసుకొచ్చి మార్కెట్‌ను నోటిఫై చేశాం. భూములు కోల్పోయిన రైతులకు రూ.10 కోట్ల నష్టపరిహారం కూడా చెల్లించాం. జీఓ నంబర్ 216 ద్వారా మార్కెట్ ఖాతాలో రూ.350 కోట్లు జమ చేశాం. రూ.1,000 కోట్ల అంచనాలతో అత్యాధునిక మార్కెట్ యార్డ్‌కు డీపీఆర్ కూడా సిద్ధం చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటింది. ఇప్పటి వరకు తట్టెడు మట్టి తీయలేదు. టీజీఐఐసీ పేరుతో విలువైన ఈ భూములను తమ అనుయాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుంది. ఇది పూర్తిగా రైతుల సమస్య. ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పని చేయాలి. కానీ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కమీషన్ల కోసం పనిచేస్తోంది.

### 'దిల్'భూములను మార్కెట్‌కెలా కేటాయిస్తారు?

ఇక్కడ భూములకు ప్రత్యామ్నాయంగా దిల్ భూముల్లో మార్కెట్ కట్టిస్తాం అంటున్నారు. ఏపీ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్(దిల్) భూములపై అనేక వివాదాలు ఉన్నాయి. వీటిలో ఏపీ వాటా అడుగుతోంది. ఈ భూములపై కోర్టు కేసులు కూడా ఉన్నాయి. పలువురు పేద రైతులు ఈ భూములపై ఆధారపడి ఉన్నారు. ఎలాంటి వివాదాలు లేని భూములను అనుయా యులకు అప్పగించి.. వివాదాస్పద దిల్ భూములను మార్కెట్‌కు ఎలా కేటాయిస్తారు? రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కన్ను కోహెడ భూములపై పడింది. ఇప్పటికే లీలా హోటల్ కేంద్రంగా కేరళకు చెందిన నలుగురు దళారులు వీటిని కొల్లగొట్టే ప్రయత్నం మొదలు పెట్టారు. 30 వేల మంది రైతులు కావాలో? లేక ముగ్గురు దళారులు కావాలో? ప్రభుత్వమే తేల్చుకో వాల్సి ఉంది. ఇక్కడ మార్కెట్ నిర్మించకపోతే ఎంత దూరమైనా పోరాడుతాం. రైతుల పక్షాన కొట్లాడుతాం'అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# 2034 వరకు మా సర్కారే

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చాం. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకొని ముందుకెళ్తాం. అందుకే పార్టీలకు అతీతంగా ఈ సభలకు ఆహ్వానించాం. గత పదేళ్లలో తెలంగాణలో ఇలాంటి సాంప్రదాయం ఎప్పుడైనా చూశారా?. ఇక్కడ కాంగ్రెస్ శాసనసభ్యులు లేకపోయినా బోథ్‌లో, నిర్మల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేశాం. మా ఎమ్మెల్యేలు లేకపోయినా ప్రజలు నష్టపోకూడదని అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నాం. పార్టీలు చూడకుండా, ప్రజల కష్టాలు చూసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.

### జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన

బాసర జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు మంజూరు చేశాం. అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తాం. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తాం. త్వరలోనే వీలైతే జూన్ 2 నాటికి ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శిలాఫలకం వేసేలా చూస్తాం. ఆదిలాబాద్ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. ఆదిలాబాద్‌లో యూనివర్సిటీకి సంబంధించి భూసేకరణ చేపట్టాం. త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అభ్యర్థన మేరకు గూడెం సత్యనారాయణస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం.

### దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ

'రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ఇప్పటివరకు దాదాపు రూ.5,400 కోట్లు ఆ ఇళ్లు కట్టుకునే పేదల ఖాతాల్లో వేశాం. ఎన్నడైనా గత ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేసిందా?. సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన ఎప్పుడైనా చేసిందా?. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మా ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తోంది. మా ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేశాం. మహిళా స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీలు) తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్‌కు హైటెక్ సిటీలో షాపులు కేటాయించాం..' అని సీఎం తెలిపారు.

### పిప్రిలో సభ సీఎం ఆలోచనే: డిప్యూటీ సీఎం

'పిప్రిలో బహిరంగ సభ నిర్వహించాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనే.. నా ఆలోచన కాదు..' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలకు సంబంధించి చర్చిస్తున్న క్రమంలో.. ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహిద్దామని సీఎం అన్నారని చెప్పారు. పిప్రి నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు వాటిని మంజూరు చేసి అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారని వెల్లడించారు. ఆనాడు మండుటెండలో తనతో నడిచి



పాదయాత్రను విజయవంతం చేశారని, ఈరోజు కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారని అన్నారు. ఇది రాజకీయ సభ కాదని ఆనాడు ప్రజలతో ఏర్పర్చుకున్న అనుబంధానికి నిదర్శనం ఈ సభ అని భట్టి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రులందరం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, అంతరాలు లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని చెప్పారు. ఆనాడు టీపీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా మల్లుభట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలు, బహిరంగ సభలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి దోహద పడ్డాయని ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. అప్పట్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెలంగాణను మేటి రాష్ట్రంగా నిలుపుతున్నారని అభినందించారు. వచ్చే ఎన్నికల్లో వందకు పైగా సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### భట్టి పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క, సీఎల్పీ నేతగా రాష్ట్రంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళు పూర్తి అయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని.. ఆనాడు భట్టి పాదయాత్ర ప్రారంభించిన పిప్రిలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక బహిరంగ సభను ప్రభుత్వం నిర్వహించింది. కాగా అప్పట్లో ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి రూ.614 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఎస్‌హెచ్‌జీల మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్‌రావు, వెడ్మ బొజ్జు, మాలోత్ రాందాస్, ఎమ్మెల్సీ దండే విఠల్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు, బీజేపీ ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, కేంద్ర మాజీమంత్రి వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పదవీకాలంలోపు

# అర్హులందరికీ తులం బంగారం

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తామన్నారు. ప్రభుత్వ కాలవ్యవధి అయిన ఐదేళ్లలోపు అన్ని హామీల్ని తప్పనిసరిగా అమలుచేస్తామని, ఆ తర్వాతే ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ తరఫున మంత్రి శ్రీధర్‌బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్ని వివరించారు. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌లా ఉండవని, చెప్పింది తప్పకుండా చేసి చూపుతామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు

# సింగిల్‌గానే..

### జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మూడు మేయర్ స్థానాలూ గెలుస్తాం: రాంచందర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 6 : అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్ ఎంసీ ఎన్నికలు.. ఇలా ఏ ఎన్నికలైనా బీజేపీ ఒంటరిగానే పోటీచేస్తోందని, అయితే ఇటీవల జరిగిన స్థానిక సం స్థల ఎన్నికల్లో అక్కడి పరిస్థితులకు అనుగుణంగా స్థానిక నాయకులు నిర్ణయాలు తీసుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు చెప్పారు. తెలంగాణలో బీజేపీకి మంచి రోజులున్నాయని, పార్టీ ఎక్కడా పొత్తులకు పోదని పేర్కొన్నారు. తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. రాష్ట్రంలో రెండు పార్టీల పాలనను ప్రజలు చూసారు కాబట్టి.. ప్రజల వద్దకు వెళ్లి బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు, నాయకులందరూ ఇందుకు కలిసి పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమ వారం 47వ బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్‌రావు, శాసనమండలి బీజేపీ ఫ్లోర్‌లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ జాతీయవాదాన్ని ఎంచుకుందని, 1980 నుంచి ఇప్పటివరకు ప్రజలు బీజేపీని విశ్వసిస్తున్నారు కాబట్టే అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామన్నారు. నైతిక విలువలు, సేవాభావంతో రాజకీయాల్లోకి వచ్చామని, సేవ అంటే సంఘటన్.. సంఘటన్ అంటే సేవ అన్నారు. పార్టీకి 40 లక్షలకు పైగా సభ్యత్వం ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. దేశంలో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా.. ఎలాంటి ఇబ్బంది లేకుండా బీజేపీ పాలన సాగుతున్నదని చెప్పారు. కేం ద్ర ప్రభుత్వ సహకారం లేకుండా రాష్ట్రాలు అభివృద్ధి చెందవన్నారు. పార్టీ ఎదగడానికి కోట్లాది మంది కార్యకర్తలు.. నాయకుల కష్టమేనని, పార్టీ సిద్ధాం తం, పార్టీ కోసం పనిచేసేవాళ్ళను చూసి నేర్చుకోవాలని, అందరం కలిసి మెలిసి పనిచేద్దామన్నారు. బాధ్యతలు కొందరికి ముందు.. కొందరికి తరువాత వస్తాయని, నిరుత్సాహపడవద్దు అని రాంచందర్‌రావు చెప్పారు. పార్టీ నాయకులపై, పార్టీ మీద మాట్లాడేటప్పుడు.. సోషల్ మీడియాలో మాట్లాడొద్దని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఏ అంశమైనా ఇంటర్నల్‌గా మాట్లాడాలని, అందరం ఏకమై ముందుకుపోదా మని, తాను కూడా మీలో ఒక కార్యకర్తనే అని అన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసి మూడు మేయర్ పీఠాలను గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్తలే బలగంగా, దేశహితమే పరమావధిగా ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. నాడు శ్యామాప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై నేడు పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందని అన్నారు.

# గ్రామాలకు వస్తా.. ప్రజా సమస్యలు పరిష్కరిస్తా..

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..
- వెల్గటూర్లో కళ్యాణ లక్ష్మి సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్06**



జగిత్యాల జిల్లా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటిల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత పార్టీలకు తీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వచ్చి సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. వివిధ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న 78 మంది లబ్ధిదారులకు రూ. 25.40 లక్షల విలువైన చెక్కులను మంత్రి ఈ సందర్భంగా అందజేశారు. ముగ్గురు దివ్యాంగులకు మంత్రి స్కూటిలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు.



## వేములవాడలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 6:**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980లో స్థాపించబడినప్పటి నుంచి దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రారంభ దశలో కేవలం రెండు లోక్‌సభ స్థానాలతో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ఈ పార్టీ, నేడు దేశ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి జాతీయ స్థాయిలో అగ్రస్థానానికి చేరుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ వరుసగా మూడోసారి దేశ పాలనలో కొనసాగుతుండటం పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాజకీయ పార్టీ అయినప్పటికీ, దేశం, ధర్మం, అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, జాతీయ భావజాలం, దేశభక్తి, సేవా దృక్పథంతో కార్యకర్తలు మరింత చురుకుగా ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి హనుమాన్లు, బోనాల శివ, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, నామాల శేఖర్, నేరేళ్ల సాయి, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, కేసరి యశ్వంత్ పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 6:**

వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటుచేసుకున్న ఒక హత్య కేసులో ముఖ్య నిందితుడైన కొండపల్లి బుచ్చయ్యను ఈరోజు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలలోకి వెళితే, 2011 సంవత్సరంలో వేములవాడలో కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయబడింది. అనంతరం విచారణ పూర్తయ్యి నిందితుడికి శిక్ష విధించబడినప్పటికీ, కొండపల్లి బుచ్చయ్య చాలా సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో గౌరవ న్యాయస్థానం అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, పోలీసుల ప్రత్యేక చర్యల ఫలితంగా ఈరోజు ఎస్సై శ్రీ రామ్మోహన్ గారు, కానిస్టేబుళ్లు గోపాల్ మరియు ఇమ్రాన్ లు కలిసి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం అతనిని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. ఈ సందర్భంగా సిఐ శ్రీ వీరప్రసాద్ గారు నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సై మరియు సిబ్బందిని అభినందించారు.

## గోశాలలో స్వామివారి కోడెల పంపిణీ

### ఏర్పాట్లను పరిశీలించిన ఇన్చార్జి ఈవో

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 6:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని తిప్పాపురం గోశాలలో రేపు మంగళవారం (06-05-2026) స్వామివారికి భక్తులు సమర్పించిన కోడెలను రైతులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆలయ ఇన్చార్జి ఈవో శ్రీ అంజనా రెడ్డి గారు పరిశీలించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణలో జరగనున్నందున, పెద్ద సంఖ్యలో రైతులు మరియు భక్తులు గోశాలకు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. స్వామివారి కోడెలను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు వాటిని సక్రమంగా అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఈవో అంజనా రెడ్డి గారు గోశాలలో ఉన్న కోడెల ఆరోగ్య పరిస్థితి, సంరక్షణ విధానం తదితర విషయాలను వెటర్నరీ డాక్టర్ మరియు అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కోడెల ఆరోగ్యం బాగుండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.రైతులు మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ఆలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



## ప్రజావాణికి 253 దరఖాస్తులు

### స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 67, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి 64, హౌసింగ్ శాఖకు 46, జిల్లా పంచాయతీ అధికారికి 13, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 9, జిల్లా విద్యాధికారికి 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, నీటి పారుదల శాఖ, సెస్ సంస్థ, ఎస్డీసీ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వైద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు మూడు చొప్పున, జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లకు రెండు చొప్పున, చేనేత చేనేత శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిజిల్లా పౌర సంబంధాల అధికారి, ఈ డీ ఎం, ఆర్ అండ్ బీ అధికారి, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు పాల్గొన్నారు



## భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ - - సౌకర్యాలపై ఇన్చార్జ్ ఈవో పర్యవేక్షణ



**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 6:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ ఇన్చార్జ్ ఈవో అంజనారెడ్డి గారు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న లడ్డు తయారీ విభాగం, లడ్డు కౌంటర్, పులిహోర ప్రసాదం నాణ్యత, అలాగే అన్నదాన సత్రంలో భక్తులకు అందిస్తున్న వన్‌డే భోజన సదుపాయంను పరిశీలించారు. అంతేకాకుండా నిత్య కళ్యాణం నిర్వహణ, సంబంధిత రికార్డులు, భక్తులకు తాగునీరు అందించే చలివేంద్ర కేంద్రం వంటి సౌకర్యాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులు వితంతువుల,దివ్యాంగులు చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు చేయాలి

**సూర్యాపేట ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన అర్హులైన వృద్ధులు వితంతువులతో మున్సిపాలిటీ కార్యాలయం హుజూర్ నగర్ లో కమిషనర్ శ్రీనివాస్ ని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ కలిసి వృద్ధులు వితంతువులు,దివ్యాంగులు చేయూత ఆసరా పెన్షన్లకు అనేకమార్లు మున్సిపాలిటీలో దరఖాస్తులు చేసుకున్న మంజూరు కాకపోవడంతో అనేక ఇబ్బందులు బాధలు పడుతున్నారని వివరించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రీవెన్స్ డే లో నూతన చేయూత సామాజిక పెన్షన్ దారులతో దరఖాస్తులు చేయించారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని అభివృద్ధి పథంలో భాగస్వాములు చేస్తున్నారని అన్నారు.




## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 123

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 6**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. లిఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 123 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కలేక్టరేట్ లో గంగవ్వ సందడి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 6.**



జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మై విలేజ్ షో, జబర్దస్త్ షో ఫేం గంగవ్వ లంబాడీ పల్లెలో మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేయాలని ఊరి ప్రజలతో కలిసి అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ లో గంగవ్వ తో సేల్ఫీలు దిగడానికి ప్రజావాణికి విచ్చుసిన ప్రజలు పోటీ పడ్డారు. కాసేపు కలక్టరేట్ లో గంగవ్వతో సందడి నెలకొంది.

# గ్రామీణులకు ఉచిత నేత్ర సేవలో లయన్స్ క్లబ్ ముందడుగు

- మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 6.**



లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో, జగిత్యాల జిల్లా పెగడపెల్లి గ్రామ పంచాయతీ సమీపంలో రేకుర్తి కంటి ఆసుపత్రి మరియు లయన్ చిదుర సురేష్ (పి డి జి ) వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ చైర్‌పర్సన్‌గా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ శిబిరం లక్ష్యమని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల సమాజ సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు.

ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్యలపై ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఆపరేషన్ సౌకర్యం కల్పించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, వార్డ్ మెంబర్స్ నంది మహిపాల్, ఓరుగలజఅంజమ్మ, గంద్ర మంగ, బొమ్మన సరోజన , కొండ శిరీష, వడ్లగట్ల శంకర్ లయన్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు, గుండేటి గంగాధర్ లియోన్ క్లబ్ జగిత్యాల ప్రధాన కార్యదర్శి, సామల శ్రీహరి కోశాధికారి లయన్ క్లబ్ జగిత్యాల, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరైంది కాదు

- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పునః సమీక్షించాలి.
- ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

**ఉప్పల్ డిపో, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**




సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నదని ,ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరైంది కాదని, ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడం అన్యాయమని,ప్రభుత్వం హామీ ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైంది కాదని, అది పేద విద్యార్థుల చదువులకు గొడ్డలి పెట్టు లాంటిదని, తక్షణమే తీర్పును పున:సమీక్ష చేయాలని కోరారు.ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారన్నారని, అలాంటిది ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి మొట్టికాయలు వేయాలని, కానీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పిచ్చి విద్యార్థుల నుండి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడం దుర్మార్గమన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులు ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్నారని, ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 15 లక్షల పైచిలుకు మంది ఉన్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారన్నారు. పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే రేవంత్ సర్కార్ పని చేస్తుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామని పుట్ట లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు చిన్నబాబు, కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్ ,శ్రీహరి, భరత్, వంశీ, శ్రీశైలం, బద్రి, సాయి గోపి నాథ్, వెంకట్, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్..

- 100 ఎకరాల్లో ఆర్టీసీ ప్రణాళిక
- గాజుల రామారంలో నిర్మాణం

**(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి) ఏప్రిల్ 6 :**

హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు.



## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 6.**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.




## సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.

## ప్రజా సేవలో ముందుండే నాయకుడు

**జమ్మికుంట బీజేపీ మండల అధ్యక్షుడిగా రమేష్ యాదవ్**

**జమ్మికుంట ఏప్రిల్ 06 ప్రజాతీర్పు**



జమ్మికుంట మండలానికి భారతీ య జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన దొంతరవేన రమేష్ యాదవ్ ప్రజా సేవలో ముందుండే నాయకుడిగా పేరుగాంచారు. జమ్మికుంట మండలం మాచి నపెల్లి గ్రామానికి చెందిన రమేష్ యాదవ్ గ్రామస్థుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ చురుకుగా పాల్గొంటూ, ప్రజలతో మమేకమై సేవలందిస్తూ విశేష ఆదరణ పొందుతున్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు, పేదలకు సహాయం, గ్రామ అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన చూపిన కృషి పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టిని ఆకర్షించడంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. స్థానికంగా యువతను ప్రోత్సహిస్తూ, పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన పాత్ర కీలకమని నాయకులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల విజయ గణపతి రమేష్ యాదవ్‌కు శాలువా కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో జమ్మికుంట మండలంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆవుల తిరుపతి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మాణదారులు మన ఇసుక వాహనంతోనే దరఖాస్తు చేసుకోవాలి

- మన ఇసుక వాహనం, వెబ్సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు
- నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు
- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**



నిర్మాణదారులు ఇసుక కోసం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ద్వారా తమకు నచ్చిన ఇసుక రీచ్ నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, దరఖాస్తు చేసుకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. నిర్ణీత పత్రాలు జత చేస్తే ఇసుక పొందవచ్చని స్పష్టం చేశారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించవచ్చని, ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు అయిందని వెల్లడించారు. ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో కల్పించిందని, దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుందని పేర్కొన్నారు. అలాగే మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 040- 23120421/8333923732 ఫోన్ నంబర్లు అందుబాటులో ఉన్నాయని, మెయిల్ ఐడీ helpdesk.tsmiv@cgg.gov.in సేవలు ఉన్నాయని తెలిపారు. ఇసుక బుక్ చేసుకునేటప్పుడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధ్రువపత్రం, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రం, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం (అప్లోడ్ చేసే డాక్యుమెంట్స్ 200 కేబీ లోపల ఉండాలని పీడీఎఫ్, జేపీజీ విధానంలో ఉండాలి) తెలిపారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఇసుక పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు.



## సమాజ సేవలో సిగురు రేణుక-రవికుమార్ ముదిరాజ్

- వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ప్రారంభం.

**బోడుప్పల్, ఏప్రిల్ 06 ( ప్రజాతీర్పు ):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సూరజ్ నగర్ కాలనీలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిగురు రేణుక రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, బింగి జంగయ్య యాదవ్ బొమ్మక్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిగురు రేణుక-రవికుమార్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 10 సంవత్సరాలుగా సూరజ్ నగర్ కాలనీలో, గత మూడు సంవత్సరాలుగా అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీ, బొల్లిగూడెం చౌరస్తా తదితర ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ వాటిని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ సంతోష్ కుమార్ కు గ్లోబల్ గ్రీన్ ఐకాన్ పురస్కారం

**బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఏప్రిల్ 17న ప్రదానం**

**(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి) ఏప్రిల్ 6 :**



పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ఇగ్నైటెడ్ మైండ్స్ నిర్వాహకులు, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ కు ప్రతిష్టాత్మక గ్లోబల్ గ్రీన్ ఐకాన్ పురస్కారం దక్కింది. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఏప్రిల్ 17న ఆయన ఈ పురస్కారం అందుకోనున్నారు. భారతదేశంలో పర్యావరణ ఉద్యమాన్ని అట్టడుగు స్థాయికి తీసుకెళ్లడంలో 'ఇగ్నైటింగ్ మైండ్స్' నిరంతర కృషి చేస్తున్నది. ముఖ్యంగా సంతోష్ కుమార్ ప్రారంభించిన "హరా హై తో భరా హై" (ఆకుపచ్చగా ఉంటేనే సిరిసంపదలు) నినాదంతో ముందుకొచ్చిన 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' దేశవ్యాప్తంగా పర్యావరణ బాధ్యతను ఒక సత్సంప్రదాయంగా మార్చింది. విద్యార్థులు, యువత, రైతులు, సామాన్యుల నుంచి జాతీయ స్థాయి సెలబ్రిటీల వరకు ఎంతోమంది ఈ ఉద్యమంలో భాగస్వాములై మిలియన్ల కొద్దీ మొక్కలు నాటారు.

**లండన్ లో వేడుక ..**

పర్యావరణ పరిరక్షణ,సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పులపై పోరాడుతున్న ప్రపంచ స్థాయి నాయకులను గుర్తించి వారికి పురస్కారాలు అందిస్తున్న బ్రిటన్ సంస్థ హెలిన్ స్పార్క్ స్ట్రాటజీస్ యూకే లిమిటెడ్ ఏప్రిల్ 17న అంతర్జాతీయ కాన్ క్లేవ్ నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా బ్రిటన్ పార్లమెంట్ లోని హౌస్ ఆఫ్ లార్డ్స్ లో సంతోష్ కుమార్ కు 'గ్లోబల్ గ్రీన్ ఐకాన్' పురస్కారాన్ని అందజేస్తారు. ఈ గౌరవం పట్ల జోగినపల్లి సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది తన ఒక్కడికి దక్కిన గౌరవం కాదని, పర్యావరణ పరిరక్షణ కోసం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ గుర్తింపుపై 'ఇగ్నైటింగ్ మైండ్స్ ఆర్గనైజేషన్' స్పందిస్తూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శాలతో పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసి భావితరాలకు పచ్చని భూమిని అందించడమే తమప్రధాన లక్ష్యమని పేర్కొన్నది.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు జారీ

- దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**రంగారెడ్డి, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**



జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె కోరారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**సిద్దిపేట, ఏప్రీల్ 6 (ప్రజా తీర్పు)**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి

**(కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు, వేములవాడ) ఏప్రిల్ 6:**



వేసవి వేడి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కోర్టుకు వచ్చే కక్షదారుల సౌకర్యార్థం వేములవాడ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ, కోర్టుకు విచారణల కోసం వచ్చే కక్షదారులు, న్యాయవాదులు, ప్రజలు తీవ్ర ఎండలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వారికి తాగునీటి సౌకర్యం అందించడం ద్వారా కొంతవరకు ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. చలివేంద్రం ద్వారా శుద్ధమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండటంతో కోర్టుకు వచ్చే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, లైబ్రరీ సెక్రటరీ మొగిలి సుజాత, మహిళ ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ మెంబర్ మారు ముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసీ మెంబర్ ఉల్లెందుల అనిల్, సబ్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, ఏపీపీ అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, గుడిసె సదానందం, రేగుల దేవేందర్, కిషోర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, మాదాసు దేవయ్య, నక్క దివాకర్, రేగుల రాజ్ కుమార్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.



## చిన్ననాటి మిత్రుని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ తన చిన్ననాటి మిత్రుడు జగన్‌ను పరామర్శించారు. సోమాజిగూడలోని యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న జగన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆసుపత్రి వైద్యులను కలిసి జగన్ ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. ప్రస్తుతం కొనసాగుతున్న వైద్య విధానం, ఆరోగ్య పురోగతిపై వైద్య బృందంతో ప్రత్యేకంగా చర్చించారు. జగన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## మెడ్ ప్లస్ ఔషధ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి

**గోదావరిఖని ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని బసంత్‌నగర్‌లో మెడ్ ప్లస్ ఔషధ కేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యుడు ఎమ్మెస్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇలాంటి ఔషధ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ముఖ్యంగా అందుబాటు ధరల్లో మందులు లభించడం ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభమైన ఈ కేంద్రం స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడంలో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజలు, ప్రముఖులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



## వేగవంతమైన పరిష్కారం దిశగా కలెక్టర్ చొరవ : 233 ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**(శరత్ రావు ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 6**

వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల దరఖాస్తులను దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో మొత్తం 233 దరఖాస్తులు అందాయి, వీటిలో అత్యధికంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి 82 దరఖాస్తులు నమోదయ్యాయి. జిల్లా యంత్రాంగం పౌరుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని కలెక్టర్ చిత్రా మిశ్రా పునరుద్ఘాటించారు. ప్రజా సేవలను సమర్థవంతంగా అందించడంలో అన్ని శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## అర్జీలు పెండింగ్‌లో ఉంచొద్దు

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి , ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

ప్రజల నుంచి వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే

పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణం రాజీవ్‌నగర్‌కు చెందిన ఆర్. రాధ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, సంబంధిత అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్గాం మండలం విస్సంపేట గ్రామానికి చెందిన పి. కిట్టయ్య తమ జీవనోపాధి కోసం పశువుల పెంపకంపై ఆధారపడి ఉన్నామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించగా, హౌసింగ్ శాఖ అధికారులకు రాసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి అర్జీకి ప్రాధాన్యతనిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ త్యాగఫలమే నేటి మహిళా హక్కులు

- 'సంఘం శరణం గచ్ఛామి' సభలో దుర్గం ప్రమీల నగేష్ ఉద్వేగభరిత ప్రసంగం

**గోదావరిఖని, ఏప్రిల్ 6 (ప్రజా తీర్పు)**



నేటి సమాజంలో మహిళలు అనుభవిస్తున్న హక్కులు, గౌరవం అన్నీ మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ త్యాగఫలమని సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ పేర్కొన్నారు. మహనీయుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి సామాజిక సమతా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శన అనంతరం ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సమాన హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చారిత్రాత్మకమని తెలిపారు. ముఖ్యంగా హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు వారసత్వ హక్కులు, వివాహ సంబంధ హక్కులు, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించారని వివరించారు. ఈ బిల్లుకు వ్యతిరేకత వ్యక్తమవడంతో తన మంత్రి పదవినే త్యజించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. అదేవిధంగా, అంబేద్కర్ జీవితంలో కీలక పాత్ర పోషించిన రమాబాయి అంబేద్కర్ త్యాగాలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సామాజిక పోరాటంలో రమాబాయి ఎదుర్కొన్న కష్టాలు, సహనమే అంబేద్కర్ విజయాలకు పునాది అని పేర్కొన్నారు. నాటక ప్రదర్శనపై ప్రత్యేకంగా స్పందిస్తూ, అందులో పాత్రలు పోషించిన ప్రతి ఒక్క కళాకారిణి, కళాకారుడు ప్రాణం పెట్టి నటించారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించారని ప్రశంసించారు. వారి నటన ప్రేక్షకులను ఆలోచింపజేసేలా, చైతన్యపరిచేలా ఉందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాకారులందరికీ ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా మహనీయుల జీవిత చరిత్రలను ప్రజలకు చేరవేయుటకు వివిధ కార్యక్రమాల ద్వారా అహర్నిశలు కృషి చేస్తున్న సామాజిక సమతా వేదిక సభ్యులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలుపుతూ, వారి సేవలను అభినందించారు. అనంతరం సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. దుర్గం నగేష్ మాట్లాడుతూ, మహనీయుల ఆశయ సాధనలో భాగంగా జ్యోతిరావు పూలే--డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దంపతులను ఆదర్శంగా తీసుకుని 'పే బ్యాక్ టు ద సొసైటీ' నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రమీల తన వ్యక్తిగత జీవితంలో నుంచే ప్రతి నెల రూ. 10,000లను పేదల విద్య, వైద్యం, ఉపాధి వంటి సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నారని వివరించారు. సమతా సైనిక దళ్ అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తోందని, సమతా ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి సేవలు అందిస్తూ, సమతా గ్రంథాలయం ద్వారా జ్ఞానాన్ని పెంపొందిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతుగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 'పే బ్యాక్ టు ద సొసైటీ' భావనను ఆచరణలో పెట్టాలని, మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఇంకా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను గుర్తించి, అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సమావేశంలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ముందుకు రావడానికి సమాజం అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. అంబేద్కర్ చూపిన మార్గం సమానత్వానికి దారితీసే మార్గమని, ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సభలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమతా వేదిక సభ్యులు, సమతా సైనిక దళ్ సభ్యులు, అంబేద్కరిస్టులు, పలువురు సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు

### ప్రజా సమస్యలపై రంజిత్ కుమార్ కృషి అభినందనీయం.

**జమ్మికుంట ఏప్రిల్ 06 (ప్రజాతీర్పు)**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సిటీ కేబుల్ కెమెరామెన్, సాక్షి టీవీ జర్నలిస్ట్ గండి రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు జమ్మికుంటలో ఘనంగా జరిగాయి. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ,కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ ఛాంబర్‌లో రంజిత్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా, బిజెపి నాయకులు కూడా రంజిత్ కుమార్ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రజల సమస్యల పట్ల రంజిత్ కుమార్ సానుకూలంగా స్పందిస్తారని కొనియాడారు. సమస్యలను తనదైన శైలిలో చిత్రీకరించి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. రంజిత్ కుమార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను మున్సిపల్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మిత్రులు పాల్గొని రంజిత్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆహార నాణ్యతపై రాజీకి నో

### 100% మెనూ అమలు తప్పనిసరి: కలెక్టర్ హెచ్చరిక

**పెద్దపల్లి, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు),**



జిల్లాలోని నివాస విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అందించే ఆహార నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కేజీబీవీ, గురుకులాలు, ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆహార విషబాధ, వాంతులు, తాగునీటి సమస్యలు వంటి ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న చిన్న విషయాలు కూడా సామాజిక మాధ్యమాల్లో పెద్ద సమస్యలుగా మారుతున్నాయని, కొన్నిసార్లు అవి అనవసరంగా రాజకీయ రంగు దాల్చుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవలి ఘటనలను గుర్తుచేస్తూ ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వంటలో ఉపయోగించే కూరగాయలు, గుడ్లు, మాంసం వంటి పదార్థాలను పరిశుభ్రంగా నిల్వ చేయాలని, వంట ప్రక్రియలో నాణ్యతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా మాంసాహార వంటకాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశమున్నందున ద్విగుణిత జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి చెల్లింపులు సమయానికి చేస్తున్నందున నిర్ణయించిన మెనూను 100 శాతం అమలు చేయాలని స్పష్టం చేశారు. గతంలో జరిగిన ఆహార విషబాధ ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలని వంట సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆహార తనిఖీ అధికారి అరవింద్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వెలుగుల వేళ.. ఆర్టిజన్ల గోస!

- కరెంటు కష్టాల్లో 23 వేల మంది కుటుంబాలు
- పేరు మారింది కానీ.. తలరాత మారలేదు
- సమాన వేతనం ఏది? ఉద్యోగ భద్రత ఎక్కడ?
- 8 నుంచి 'పవర్' సమ్మె.. సర్కారు స్పందించేనా?

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 6 (ప్రజా తీర్పు) :**

రాష్ట్రానికి 24 గంటల వెలుగులు అందించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న విద్యుత్ 'ఆర్టిజన్ల' బతుకులు నేడు అంధకారంలో మగ్గుతున్నాయి. కరెంటు స్తంభమెక్కి ప్రాణాలకు తెగించి లైన్లు సరిచేసే ఈ 'వెలుగుల వీరుల' పట్ల ప్రభుత్వం, యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 23 వేల మంది ఆర్టిజన్ల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోక, వారు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**'ఆర్టిజన్' అని పిలిచారు.. అన్యాయం చేశారు!**

?గతంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులను 'ఆర్టిజన్లు'గా విలీనం చేసుకున్నప్పుడు వారి జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని ఆశించారు. కానీ, కేవలం పేరు మార్పు తప్ప తమ ఆర్థిక స్థితిగతుల్లో ఎలాంటి మార్పు రాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెగ్యులరైజేషన్ ఊసేది?:**

దశాబ్ద కాలంగా విధుల్లో ఉన్నా తమను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించడం లేదని ఆర్టిజన్లు వాపోతున్నారు. నైపుణ్యం కలిగిన తమను విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని వారు కోరుతున్నారు.

చాలీచాలని జీతాలు: ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ రోజుల్లో పాత వేతనాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నా, వేతనం విషయంలో మాత్రం వివక్ష చూపుతున్నారని 'సమాన పనికి - సమాన వేతనం' ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



సమాజం దృష్టిలో మేము పర్మినెంట్ కార్మికులము. ప్రభుత్వం, విద్యుత్ సంస్థల లెక్కల ప్రకారము మేము అవుట్ సోర్సింగ్ కార్మికులము. అంతేకాకుండా మేము ఒక్కొ సబ్ స్టేషన్లలో (5)గురు చేయవలసిన పనిని (2) ఇద్దరితో (3) ముగ్గురితో చేసిస్తున్నారు. 365 రోజులు 450 పైన డ్యూటీలు చేస్తున్నాము. స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ ప్రకారము 8-00 గంటల షిఫ్ట్ డ్యూటీ వారంతపు సెలవు ఓవర్ టైం చేపిస్తే ఓవర్ టైం వేతనం ఇవ్వాలని వున్నప్పటికి ఇవ్వకుండా కార్మిక చట్టం ప్రకారము శ్రమ దొపిడి వెట్టి చాకిరికి గురి అవుతున్నాము.

**వడ్డేపల్లి సురేష్, ఆర్టీజన్ గ్రేడ్ 2**
**రామగుండం**

పీఆర్సీ జాప్యం: 2026 పీఆర్సీ అమలుపై స్పష్టత లేకపోవడం, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేపట్టకపోవడంతో వేల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి.

**ప్రాణం పోతే.. పట్టించుకోరా?**

?విద్యుత్ క్షేత్రస్థాయి పనుల్లో ప్రమాదాలు సర్వసాధారణం. అయితే, విధి నిర్వహణలో ప్రమాదానికి గురై ఆర్టిజన్లు ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. తగిన నష్టపరిహారం అందక, కారుణ్య నియామకాలపై స్పష్టత లేక మృతుల కుటుంబాలు వీధిన పడుతున్నాయి. భద్రతా పరికరాల లేమి, పని ఒత్తిడి తమ ప్రాణాల మీదకు తెస్తోందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

**మండుతున్న ఆర్టిజన్లు..**

ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ( జేఏసీ) ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. వంటా-వార్పు, ధర్నాలతో ఇప్పటికే తమ గళాన్ని వినిపించారు. యాజమాన్యం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించకపోతే ఏప్రిల్ 8, 2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరిస్తున్నారు.



మాకు విద్యార్హతలను ఆధారంగా చేసుకొని నియమిత (స్థిర) ఉద్యోగాల్లోకి మార్పు (కన్వర్షన్) కల్పించేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు ఉపాధీన సేవల నియమాలు, 1996ను తెలంగాణ రాష్ట్రం స్వీకరించిన ఆదేశాలు 2016 ప్రకారం, సాధారణ పరిపాలన (సర్వీసులు--డి) శాఖ జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం. 196, తేదీ 28.05.2016 ఆధారంగా, ఒక సేవా నియమావళి నుంచి మరొక సేవా నియమావళికి సేవ మార్పుతో నియామకం చేయుటకు బదిలీ ద్వారా నియామకం (అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్) జి.ఓ. నెం. 308/సీజీఎం (మానవ వనరులు)/2007 ప్రకారం, విద్యుత్ సంస్థలో ఒక సేవా నియమావళిలో ఐదు సంవత్సరాల సేవ పూర్తి చేసిన వారిని బదిలీ ద్వారా నియామకం విధానం ఉపయోగించి మమ్మల్ని నియమిత (స్థిర) ఉద్యోగాల్లోకి మార్పు చేయగలరని వినమ్రంగా కోరుతున్నాము. అదనంగా, ప్రస్తుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మరియు ఉప ముఖ్యమంత్రి గారు తమ పాదయాత్రల సందర్భంగా మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిసన్ కార్మికులను పూర్తిస్థాయి శాశ్వత ఉద్యోగులుగా చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గౌరవపూర్వకంగా గుర్తు చేస్తున్నాము.

**కొంకటి శ్రీనివాస్ ఏజీ-1**
**టెలికాం రామగుండం**

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఇల్లందకుంట బీజేపీ మాజీ మండల అధ్యక్షులు

**జమ్మికుంట ఏప్రిల్ 06 ప్రజాతీర్పు**



భారతీయ జనతా పార్టీ 48వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా గ్రామ బూత్ అధ్యక్షులు చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యంత ప్రముఖ రాజకీయ పార్టీగా నిలిచి, దేశ అభివృద్ధి, జాతీయ సమగ్రత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నది. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే నినాదంతో సమాన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోంది. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత వంటి అంశాలలో అనేక పథకాలను అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందింది. అలాగే దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోంది. పార్టీ సిద్ధాంతాలు, విలువలు గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని పార్టీ స్థాపకుల సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, బండి సాంబరాజు, వట్టపెల్లి శరత్ చంద్ర, మట్ట బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దురిశెట్టి ఓంకార్, కలకోట సమ్మయ్య, దేవునూరి కిరణ్, బుర్ర మల్లయ్య, వంగ లింగారెడ్డి, ఉయ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన వెల్గటూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ

- కాంగ్రెస్ పార్టీకి షాక్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 6**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ ప్రసాద్ సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి, బిజెపి పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబారిపేటలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మామిడిపల్లి ప్రసాద్ సుమారుగా 100 మంది తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంలో కొనసాగుతుందే తప్ప పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. 46 ఏళ్ల క్రితం కేవలం రెండు పార్లమెంటు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు మూడు దఫాలుగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టడం హర్షనీయమని, గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని, నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితుడనై బిజెపి పార్టీలో చేరానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టేది బిజెపి పార్టీయేనని మామిడిపల్లి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రావు హన్మంతరావు, నాయకులు తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, గోపినవేని గంగాచలం యాదవ్, మామిడిపల్లి రమేష్, ముచ్చర్ల రాజు, ఎర్రోజు శ్రీనివాస్, మామిడిపల్లి మధుకర్, మెడపట్ల శిరీష్, మామిడిపల్లి సత్తయ్య, ఆరెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్యం బలి కావద్దు - భవిష్యత్తు అంధకారం కావద్దు

- బాల్యవివాహాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహణ.
- డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ.

**బోడుప్పల్/ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడలో మహిళా మండలి ఇన్చార్జి లక్ష్మీ ఆధ్వర్యంలో బాల్యవివాహాల (చైల్డ్ మ్యారేజ్)పై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, గర్భధారణ సమయంలో అనేక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. అలాగే చదువు మధ్యలోనే ఆగిపోవడం వల్ల భవిష్యత్తు అవకాశాలు తగ్గిపోతాయని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, ఇటువంటి ఘటనలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ, నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బాలకృష్ణ, ఏ. వెంకటేశ్వర్లు, స్పందన సీఈవో శోభారాణి తమ ప్రసంగాల్లో బాల్యవివాహాల నిర్మూలన కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో జరిగే బాల్యవివాహాలను అడ్డుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ద్వారా పాల్గొన్నవారిలో చైతన్యం పెంపొందించడంతో పాటు, బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో సదస్సు విజయవంతంగా ముగిసింది.



# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం. అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.



# కాన్సర్ కు రక్షణ హెచ్.పి.వి టీకా : వైద్యాధికారి అన్వర్

**పాపన్నపేట /మెదక్, ఏప్రిల్ 06 (ప్రజాతీర్పు):**

9 నుండి 14 సంవత్సరాల బాలికలకు ఉచిత హెచ్.పి.వి టీకాలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి అన్వర్ తెలిపారు. సోమవారం పాపన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.పి.వి టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు ఈ టీకా తోడ్పడుతుందన్నారు. తొలి రోజు 16 మంది బాలికలకు ఈ టీకాలు వేశారు. తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ విష్ణువర్ధన్, హెల్త్ సిబ్బంది రాజశ్రీ, ఉపసర్పంచ్ సద్దామ్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# పేదలకు వరం కళ్యాణ లక్ష్మి, సీఎం ఆర్ఎఫ్

### మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**పెగడపల్లి, ఏప్రిల్ 6 (ప్రజా తీర్పు)**



ఈరోజు పెగడపల్లి ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి ప్రతిపాదనలతో మంజూరైన కళ్యాణ లక్ష్మి, లబ్ధిదారులు 42, సీఎంఆర్ఎఫ్ 75 లబ్ధిదారుల కు 90,9000/- తొంబై లక్షల తొమ్మిది వేల విలువగల చెక్కులను తహసిల్దార్ ఆనంద్ కుమార్ తో కలిసి పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అన్ని విధాల మేలు జరుగుతుందని కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి లాంటి పథకాల ద్వారా లక్షలాదిమంది పేదలు లబ్ధి పొందుతున్నారన్నారు అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు యువతకు 74 వేల ఉద్యోగాలు రైతులకు రైతు భరోసా రైతు రుణమాఫీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేదలందరికీ పథకాలు చేరే విధంగా ముందుకు సాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్తిరెడ్డి ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఒరుగల అరుణ శ్రీనివాస్ అయితరవేణి లక్ష్మణ్ మోకేనపల్లి గోపాల్ కాసవికుమార్ పులి రాజేశం ఇస్లావత్ రమేష్ నాయక్ జీల రాకేష్ యాదవ్ బలరాం రెడ్డి దన్యాల రజిత సురేష్ మేకల అంజమ్మ మల్లయ్య మేక శ్రీవాణి సుధాకర్ రెడ్డి ముంజ మహేశ్వరి మధు రాచకొండ ఆనంద్ ఉపసర్పంచులు ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి కుంచె రాజేందర్ ఏగుర్ల మహేందర్ పెంటల తిరుపతి అజ్మీర రజిత కుమార్ మార్కెట్ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ చెట్ల కిషన్ లింగంపల్లి మహేష్ బాలసాని శ్రీనివాస్ మండల నాయకులు కడారి తిరుపతి నీరటి రాజ్ కుమార్ ఇస్లావత్ రవి నాయక్ పూసాల తిరుపతి బొడ్డు రమేష్ సుంకరి రవి నారాయణ రెడ్డి ఆరెల్లి స్వామి పలువురు నాయకులు పాల్గొన్నారు



# గ్రామీణ మహిళలకు మగ్గం పనిలో శిక్షణ

- స్వయం ఉపాధితో ఆర్థిక బలానికి దారి చూపాలని సూచన

**పెద్దపల్లి, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళల కోసం మగ్గం పనిపై శిక్షణ బ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ శిక్షణలో మొత్తం 35 మంది మహిళలు పాల్గొంటున్నారు. కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి కైలాందిని ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని సూచించారు. మగ్గం పనిలో శిక్షణ పొందడం ద్వారా ఇంటి వద్ద నుంచే ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ పరిషా రాకేష్ మాట్లాడుతూ, ఈ శిక్షణలో మగ్గం పనితో పాటు పారిశ్రామిక అభివృద్ధి శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామని తెలిపారు. దీని ద్వారా మహిళలు స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి: కలెక్టర్ పిలుపు

**పెద్దపల్లి, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకుని ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా సోమవారం ఆయన ఆయుష్ వైద్యులతో కలిసి కలెక్టరేట్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏప్రిల్ 10న ఉదయం 6.30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే రోజు ఉదయం 9.30 గంటలకు పెద్దపల్లిలోని ఆయుష్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో ఆయుర్వేద, హోమియో, యునాని వైద్యులు సేవలు అందించి ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, చర్మ వ్యాధులు, జీర్ణ సమస్యలు, శ్వాసకోశ సమస్యలు, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ముఖ్యంగా పెద్దపల్లి పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు పాల్గొన్నారు.



# విద్యార్థినుల భద్రతకు షీ టీమ్ అవగాహన

### చెన్నూరులో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహణ

**రామగుండం కమిషనరేట్, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

విద్యార్థినుల భద్రత, మనోధైర్యం పెంపొందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చెన్నూరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. చెన్నూరు ఇన్స్పెక్టర్ బన్సీలాల్, షీ టీమ్ ఎస్ఐలు హైమ, ఉషారాణి ఆధ్వర్యంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనల నేపథ్యంలో విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం లేదా ఏదైనా విషయంలో విఫలమవడం జీవితాంతం ప్రభావం చూపదని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. యోగా, ధ్యానం, శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చని వివరించారు. సమస్యలను మనసులో పెట్టుకోకుండా స్నేహితులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. షీ టీమ్ సేవలపై అవగాహన కల్పిస్తూ అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయాలని, రామగుండం షీ టీమ్ (6303923700), మంచిర్యాల షీ టీమ్ (8712659385) నంబర్లను సంప్రదించాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే సైబర్ క్రైమ్ సహాయ కేంద్రం 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చెట్ల తిమ్మాయిపల్లి కి చెందిన చేపూరి సాయిబాబుకు సన్మానం బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మాసాయిపేట్, వంజరపు ఎల్లం, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**



మెదక్ జిల్లా మాసాయిపేట్ మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామ వాస్తవుడైన చేపూరి సాయి బాబాకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉత్సవాల కమిటీ దళిత సంఘాల ఆధ్వర్యంలో మాసాయిపేట మండలానికి చేసిన సేవకు గాను జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ జిల్లా టీఎస్జీవో చేతుల మీదుగా శాలువ తో సన్మానం చేసి మెమెంటోను అందజేశారు

# ఆరోగ్యకరమైన జీవనానికి ఈట్ రైట్ - వాక్

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 06 (ప్రజా తీర్పు ):**




పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకో శరీరానికి వ్యాయామాన్ని అందించు ఆరోగ్యకరమైన సమాజానికి నాంది పలుకు పండుగ వాతావరణంలో ఈట్ రైట్ – వాక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా, లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి రాందాస్ చౌరస్తా వరకు వాకింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై పటిష్ట చర్యలు చేపట్టారు. ఈట్ రైట్ ఫైట్ డీసీజ్, హెల్త్, ఫుడ్ సేఫ్టీ, సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఎడ్యుకేషన్, ఫారెస్ట్, పోలీస్ స్పోర్ట్స్, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఇండస్ట్రీస్ జిల్లా పరిషత్,వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది, పాల్గొన్నారు ఈరోజు సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు, ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. రాందాస్ చౌరస్తాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ హెల్త్ వీక్ కార్యక్రమంపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' – 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈరోజు నుండి వారం రోజులపాటు హెల్త్ వీక్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుని శరీరానికి చక్కటి వ్యాయామాన్ని అందించి ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. శరీరానికి. శక్తిని అందించాలంటే ప్రోటీన్స్ తప్పనిసరిగా ఉండాలని ఫైబర్, ప్రోటీన్స్ ఉండే ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవాలి కార్బోహైడ్రేట్స్ ను తగ్గించి తీసుకోవాలన్నారు శరీరానికి ఆహారం ఎంత అవసరమో వ్యాయామం కూడా అంతే అవసరమని చెప్పారు. ఈ హెల్త్ కి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో పనిచేసే ఉత్తమ వర్కర్ లను గుర్తించి, సత్కరిస్తున్నామన్నారు..ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి, పోషకాహారంపై విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న ఎయిడ్స్ నియంత్రణపై రెడ్ రన్ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాన్స్జెండర్ వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే ఎయిడ్స్ నివారణపై కళాజాతలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా కేజీబీవీల్లో, యోగా కేంద్రాల్లో యోగా సాధన చేయించాలని, అలాగే ఆయుష్ పై ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 11న మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై వ్యాస రచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి .సి హెచ్ డాక్టర్ శివ దయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ఓ జో.జి, డీఈఓ విజయ, బి డబ్ల్యు.ఓ హేమ భార్గవి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మత్స్య శాఖ అధికారి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ కే.హేమావతి

**సిద్దిపేట ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు )**

సోమవారం జిల్లా కలెక్టర్ విద్యాశాఖ మరియు ఈడబ్ల్యూఐడిసి అధికారులతో సమావేశం నిర్వహించి 2017-18 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలు , కేజీబీవీలు మోడల్ స్కూల్ లలో చేపట్టిన అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, లేబరేటరీలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు మొత్తం 92 పనులు మరియు వివిధ రిపేర్లకు సంబంధించి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ చివరి దశలో ఉన్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అదేవిధంగా మిగతా పనులను మే చివరి వారంలోగా పూర్తిచేసి జూన్ లో పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఏ పని కూడా పెండింగ్లో ఉండకుండా అన్ని పూర్తి చేసి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డిని, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి గ్రామ అభివృద్ధికి సహకరించాలి సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 6**

ఏప్రిల్ 6: పెద్ద లింగాపూర్ గ్రామంలోని పాలకవర్గం ప్రతి సోమవారం వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం మరియు హెల్త్ సెంటర్ తో పాటు 8 9 వార్డ్ లను సందర్శించడం జరిగింది గత మూడు వారాలుగా వార్డు సందర్శన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తుందని తిరిగిన ప్రతి వార్డులో మంచినీటి పైపుల మరమ్మత్తులు మరియు గేటు వాల్స్ వీధి దీపాలు ఎప్పటికప్పుడు కొత్తవి అమర్చడం జరుగుతుందని పూర్తిగా కాలిపోయిన స్థానంలో కొత్త విధి దీపాలు వేయడం జరుగు తుందని అలాగే 30 సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి మురికి కాలువ చాలావరకు కూలిపోయిందని వాటి స్థానంలో మురికి కాలువ నిర్మించాల్సి అవసరం ఉందని గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరిస్తూ పాలకవర్గం ముందుకు సాగుతుందని వార్డు సందర్శన కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ప్రజల భాగస్వామ్యం లేనిదే ఎలాంటి అభివృద్ధి జరగదని సర్పంచ్ వసంత నరసయ్య తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్ వార్డు సభ్యులు విజయ లక్ష్మి, రాణి, అనిల్ నవీన్ రజనీకాంత్ శ్రీనివాస్ అనిల్ గ్రామపంచాయతీ సిబ్బంది బాబు మరియు ఆశ వర్కర్ మల్లవ్వ భాగ్య మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఫంక్షన్ హాల్ బ్యాలెన్స్ పనులతోపాటు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

కవ్వంపల్లి సత్యనారాయణ

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 6**

ఏప్రిల్ 6:పత్తికుంటపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఫంక్షన్ హాల్కు సంబంధించిన బ్యాలెన్సింగ్ పనులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా శిలాఫలకం ఆవిష్కరించి, అనంతరం ఎలుకపల్లి రేణుక, బోయిని పద్మ, ఇరుమల్ల కవిత ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లను స్థానిక ఎమ్మెల్యే సర్పంచి జుట్టు శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంత ఇంటికి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఫంక్షన్ హాల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## మూడు కోట్ల 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చేరు, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీ నుండి ఐలాపూర్ తాండ వరకు, లాలా బాయి కాలనీ నుండి బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా వరకు మూడు కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు మరియు బిటి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నూతన రహదారుల నిర్మాణం ద్వారా ఆయా కాలనీల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా రహదారుల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈఈ సురేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి :

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 06 (ప్రజా తీర్పు ):**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తులకి ఇంకా గడువు ఉన్నది!

- తొందర పాటు తో తప్పులు చేయొద్దు టీయూ డబ్ల్యూ జే జిల్లా నేతలు

**పటాన్ చేరు, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**

అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తుల కు సంబంధించి సోమవారం వరకే గడువు అనేది పూర్తిగా అవాస్తవం అని టీ యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రుమాండ్ల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అసిఫ్ పేర్కొన్నారు. ఇంకా జిల్లా స్థాయిలో అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు కాలేదని వారన్నారు. ఈ కమిటీ ఏర్పాటు కావడానికి సమయం పడుతుందని అన్నారు. కమిటీ ఏర్పాటు అయిన తర్వాత సమావేశం జరగడానికి మరో రెండు మూడు రోజులు పడుతుంది అని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో కూడా కమిటీ సమావేశం జరిగి, కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అర్హులైన జర్నలిస్టు మిత్రులందరికీ కార్డులు వచ్చే విధంగా కొన్ని గైడ్ లైన్స్ రాబోతున్నాయని చెప్పారు. ఈ కారణంగా దరఖాస్తు చేసుకునే గడువు ఇంకా ఉన్నదని స్పష్టం చేశారు. జర్నలిస్టు మిత్రులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. అందరూ ఒకటే సారి దరఖాస్తు చేస్తున్నందున,సర్వర్ లో కూడా సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఈ తొందర పాటు లో తప్పులు దొర్లే అవకాశం ఉన్నదని వారు అన్నారు. తప్పులు దొర్లితే దరఖాస్తులు తిరస్కరణకు గురవుతాయని పేర్కొన్నారు. గడువు ఇంకా ఉన్నందున ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని వారు సూచించారు. రెండు సంవత్సరాల తర్వాత కొత్త కార్డులు వస్తున్నాయని, అర్హులందరికీ అక్రెడిటేషన్ కార్డు రావాలని యూనియన్ నేతలు ఆకాంక్షించారు.




## ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 06 (ప్రజా తీర్పు ):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను జిల్లా అధికారులు పక్కగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, క్షేత్రస్థాయి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొట్లపల్లి గ్రామ వాసికి డాక్టరేట్ ప్రధానం

**సిద్దిపేట హుస్నాబాద్, ఏప్రిల్ 6 (ప్రజా తీర్పు**



హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి ప్రశాంత్కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. పొలిటికల్ సైన్స్ లో విశిష్ట సాధన – జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు వంటి వాటితో పాటు "ఇంపాక్ట్ ఆఫ్ రిజర్వేషన్స్ ఆన్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ -- ఎ స్టడీ" అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి గాను ఆయనకు పొలిటికల్ సైన్స్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీ హెచ్ డి) పట్టా మంజూరు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే. రాజేందర్ తెలిపారు. ఈ పరిశోధనను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం పర్యవేక్షణలో ప్రశాంత్ విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధన కాలంలో ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో 8 కి పైగా పరిశోధన పత్రాలు సమర్పించి ప్రతిభను చాటుకున్నారు. కాకతీయ యూనివర్సిటీలోనే ఎం.ఏ, ఎంసీజే చదివిన ప్రశాంత్, ఎం.ఏలో గోల్డ్ మెడల్ సాధించడం విశేషం. సాధారణ గ్రామీణ నేపథ్యంలో ప్రారంభమైన ఆయన విద్యా ప్రయాణం, డాక్టరేట్ సాధనతో ఉన్నత స్థాయికి చేరింది. ప్రశాంత్ డాక్టరేట్ సాధించిన సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, గ్రామస్తులు ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బిజెపి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**సిద్దిపేట, ఏప్రిల్ 6 (ప్రజాతీర్పు)**




1980 ఏప్రిల్ 6న ఏర్పాటైన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.సోమవారం సిద్దిపేట బీజేపీ కార్యాలయంలో జరిగిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.దేశమే ప్రథమం' అనే నినాదంతో బిజెపి ముందుకు సాగుతోందన్నారు.ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేసేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శిక్షణ తరగతులలో పాల్గొని పార్టీ సిద్ధాంతాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. అన్ని మనకే తెలుసు అని కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా మనకు మనమే అప్డేట్ చేసుకుంటే మంచి స్థాయికి ఎదుగుతామన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.పార్టీ ప్రోత్సాహంతో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో గతంలో కంటే మంచి ఫలితాలు వచ్చాయన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, చింత సంతోష్, తుంగ కనకయ్య,సురేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

